క్లుప్తంగా

దళిత స్పీకర్‌కు అవమానం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళితుడు స్పీకర్ కుర్చీలో ఉండటం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు నచ్చడం లేదని వ్యాఖ్యానించారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోవాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో చేపడుతున్న డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీ ఎంపీటీసీ పాపనొల్ల బీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రూ.3 కోట్లతో డబుల్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఏఎంసీ డైరెక్టర్ ఆస సురేశ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడదను అరికట్టాలి



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో కోతుల బెడదను అరికట్టాలని స్థానికులు గురువారం మున్సిపల్ కమిషనర్ మహేశ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఎల్లారెడ్డిలో కోతులు బాగా పెరిగి జనాలకను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు దాడులు చేసి గాయపరుస్తున్నాయని వారు విన్నవించారు.

జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న అన్నారు. ఆయన గురువారం తాడ్వాయి మండల కేంద్రంలో మాట్లాడారు. జనాభ ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారన్నారు. ఎస్సీ వర్గీకరణ సరిచేయకుండానే గ్రూపు-1, గ్రూపు-2 ఫలితాలను విడుదల చేయడం సరికాదన్నారు. ఆయన వెంట రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాగయ్య, వెంకట్‌రాములు, శ్రీశైలం తదతరులున్నారు.

ఎల్లారెడ్డిలో ఎంఆర్‌పీఎస్ నేతల నిరసన

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో ఎంఆర్‌పీఎస్ నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణంలో వారు నిరసన తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలోని లోపాలను సరిదిద్దాలని, ఎస్సీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు పద్మారావు, శివనంది, రామచంద్రం తదితరులున్నారు.

ఆలయానికి భారీ విరాళం



కామారెడ్డి అర్బన్: స్థానిక అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి మాచారెడ్డి మాజీ ఎంపీపీ ఎల్.నర్సింగరావు గురువారం రూ.5 లక్షల విరాళం అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం నగదు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు నస్కంటి శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, కుంబాల రవియాదవ్, గురుస్వామి ఉదయ్, మాజీ కౌన్సిలర్ ఎం.శ్రీకాంత్, ఎస్.రాంమోహన్, మాచారెడ్డి మండల నాయకులు కొత్త అరవింద్, రాహుల్‌గౌడ్, సన్నీగౌడ్, నవీన్ రెడ్డి, మద్దెల రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



నిజాంసాగర్(జుక్కల్): హోలీ పండుగను పురస్కరించుకొని మద్యం సేవించి వాహనాలను నడుపొద్దని వాహన చోదకులకు ఎస్సై శివకుమార్ సూచించారు. గురువారం గోర్గల్ శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. హోలీ పండుగను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, అతిగా మద్యం సేవించి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని ఎస్సై సూచించారు.

ఉత్సాహంగా హోలీ



సీతారాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో హోలీ వేడుకలు



పిట్లంలో హోలీ జరుపుకుంటున్న ప్రజలు

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ చేసుకున్నారు. ప్రతి ఏటా హోలీ పండుగకు ఒకరోజు ముందే కామ దహనం చేసి మరుసటి రోజు హోలీ వేడుకలను నిర్వహించుకోవడం పలు చోట్ల ఆనవాయితీగా వస్తోంది. గ్రామాల్లో బుధవారం కాముని దహనం చేసి గురువారం హోలీ జరుపుకోగా.. పట్టణాల్లో గురువారం కాముని దహనం చేశారు. పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ రోజంతా గడిపారు. పలు పాఠశాలల్లో హోలీ వేడుకలు జరిగాయి.

– సాక్షి నెట్‌వర్క్



గౌరారంలో..



బోర్లం ప్రభుత్వ పాఠశాలలో ..



బాన్సువాడలో..



కల్వరాల్‌లో.. పద్మశాలి సంఘం సభ్యులు

ఆకట్టుకున్న జడకొప్పు ఆట

బాన్సువాడ రూరల్: హోలీ పురస్కరించుకుని తిర్మలాపూర్‌లో యువకులు జడకొప్పులాట ఆడారు. గ్రామంలో పచ్చని పందిరి వేసి ఆధ్యాత్మిక పాటలకు తగ్గట్లు నృత్యం చేస్తూ జడకొప్పు వేశారు. ఉగాది పండుగనాడు తిరిగి జడ కొప్పును తీస్తామని గ్రామానికి చెందిన మజ్జిగ జీవన్ తెలిపారు.



తిర్మలాపూర్‌లో జడకొప్పు ఆడుతూ..



అయిలాపూర్ పాఠశాలలో..



భిక్కనూరు చైతన్య విద్యానికేతన్‌లో..



ఆరేడ్ అంగన్‌వాడీ కేంద్రంలో..



బ్రాహ్మణపల్లిలో హోలీ సంబరాల్లో యువకులు



ఎల్లారెడ్డిలో కాముని దహనం చేస్తున్న ప్రజలు

కృత్రిమ రంగులను చల్లుకోవద్దు

కామారెడ్డి అర్బన్: మార్కెట్‌లో అమ్మే కృతిమ రంగులను వినియోగించవద్దని కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం కళాశాల వృక్ష, అటవీ, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు గోగుపువ్వు, మందార, శంకుపూలు, నారింజ తొక్క, బీట్‌రూట్, పాలకూర, క్యారెట్‌లతో సహజ రంగులను తయారు చేసి ప్రదర్శించారు. వైస్ ప్రిన్సిపల్ కిష్టయ్య, అధ్యాపకులు జయప్రకాష్, దినకర్, శ్రీవల్లి, శ్రీలత, స్వాతి, రాజశ్రీ, మానస, శారద, శ్రీనివాస్, వెన్నెల, వర్షిణీ, రమణ, రాజేందర్‌లు పాల్గొన్నారు.



తయారు చేసిన రంగులతో విద్యార్థులు, అధ్యాపకులు



రామారెడ్డిలో..



జిల్లా కేంద్రంలో వికాస్‌నగర్‌లో..

మాల్తుమ్మెద సర్వసభ్య సమావేశంలో రసాభాస

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మాల్తుమ్మెద సొసైటీ సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. సమావేశం మొదలయింది మొదలు పూర్తయ్యేవరకు రైతులు సొసైటీ సీఈవోతోపాటు పాలకవర్గ సభ్యులపై ప్రశ్నలవర్షం కురిపిస్తూ వారిని నిలదీశారు. గోపాల్‌పేట రైతువేదికలో గురువారం సొసైటీ చైర్మన్ నర్సింలు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సొసైటీ ద్వారా జరిపిన లావాదేవీల గురించి సీఈవో సందీప్ చదివి వినిపిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. సొసైటీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమకు రుణమాఫీ జరగలేదని రైతులు మండిపడ్డారు. అలాగే పలు విషయాలపై నిలదీశారు. సమావేశంలో ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీచైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రాంచందర్‌రెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



పాలకవర్గ సభ్యులను నిలదీస్తున్న రైతులు

మండల సమాఖ్య ఈసీలు, పదాధికారుల ఎన్నిక



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించినట్లు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఈసీలు, పదాధికారులను నూతనంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అధ్యక్షురాలిగా గడ్డం సులోచన, కార్యదర్శిగా భూమవ్వ, కోశాధికారిగా భాగ్యలక్ష్మిలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. స్పెషల్ ఆఫీసర్ జగదీశ్ కుమార్, సీసీలు మన్సూర్‌ఖాన్, నజీర్, శ్రావణ్, స్వప్న, మెహర్, అంజయ్య, గంగరాజు, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

బాన్సువాడ రూరల్: బోర్లం రోడ్డులో గల తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను గురువారం బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన ఆహారం పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంచాయితీ కార్యదర్శులు భరత్, సృజన్ ఉన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో ప్రకాష్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బీబీపేటలో ఎస్సీ హాస్టల్..

బీబీపేట: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను గురువారం ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. వసతులను వార్డెన్ యాదగిరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు.

సింగిల్‌విండో రైతులకు డివిడెండ్ పంపిణీ

భిక్కనూరు: అంతంపల్లిలోని సింగిల్ విండోలో సభ్యులైన రైతులకు గురువారం డివిడెండ్‌ను చైర్మన్ వెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ విండోలో సభ్యులైన రైతులకు వారి వాటా ప్రకారం 10 శాతం డివిడెండ్‌ను అందజేస్తున్నామన్నారు. విండో వైస్‌చైర్మన్ రాజిరెడ్డి, సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు సీడీసీ చైర్మన్ ఇర్షాదొద్దీన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు గాదారి శ్రీనివాస్ రెడ్డి, రూపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బీరయ్య, విండో చైర్మన్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కులు..

బాన్సువాడ రూరల్: బోర్లం గ్రామంలో ఇటీవల ముగ్గురు వేర్వేరు కారణాలతో మృతి చెందారు. వారు గతంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సులో పాలసీలు తీసుకుని ఉండటంతో వారి నామినీలకు గురువారం బీమా సంస్థ ఈడీ శ్రీనివాస్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఏజీఎం సతీష్, డీఎం శ్రీనివాస్, మేనేజర్ నవీన్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భజన సామగ్రి బహూకరణ

భిక్కనూరు: కంచర్ల గ్రామంలోని హన్‌మాన్ స్వాములకు అవసరమైన భజన సామగ్రిని మెజీషియన్ సంతోష్ గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సంతోష్‌ను అభినందించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

భిక్కనూరు: మండల కేంద్రం సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు భిక్కనూరు పీహెచ్‌సీ వైద్యులు దివ్య ఆధ్వర్యంలో గురువారం వైద్య పరీక్షలను నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రఘు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో ఉచిత కంటి శిబిరం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో గురువారం ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఆప్తాల్మిక్ వైద్యులు హరికిషన్ 46 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

కంటి అద్దాలు..

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కంటి వైద్యులు మనోజ్, సాధనలు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. అవగాహన కల్పించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. హెచ్‌ఎం శ్రీనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై రంజిత్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రం సమీపంలోని నల్లమడుగు చౌరస్తా వద్ద గురువారం ఎస్సై వెంకట్రావు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని వారికి, వాహనాల ధ్రువపత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. కానిస్టేబుల్ శంకర్, హోమ్ గార్డు హమీద్, సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్ : కిడ్నీ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఫరీదా సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్‌లో వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రిలో వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజూ 5 లీటర్ల నీరు తప్పకుండా తాగాలన్నారు. ఉప్పు, చక్కెరను తినే ఆహారంలో తగ్గించాలని సూచించారు. క్రమం తప్పకుండా నాలుగు నెలలకు ఒకసారి రక్త పరీక్ష చేయించుకుంటే ముందస్తుగా వ్యాధులను గుర్తించి చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు. ఆస్పత్రి ఆర్‌ఎంవో యాదగిరి, వైద్యులు బన్సీలాల్, వెంకట్, శరత్ కుమార్, నర్సింగ్, సూపరింటెండెంట్ స్వరూప రాణి, డయాలసిస్ మేనేజర్ శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్

17, 18 తేదీల్లో అంగన్‌వాడీల ధర్నా

బాన్సువాడ : ఈ నెల 17, 18వ తేదీల్లో కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. గురువారం సీడీపీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ అధ్యక్షురాలు మహాదేవి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని, న్యాయమైన 23 డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు అంగన్‌వాడీ సెంటర్లు బంద్ ఉంటాయని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు రవీందర్, ఖలీల్, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, బాలమణి, స్వరూప ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పనులు నాణ్యతతో చేపట్టాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : పనులు నాణ్యతతో చేపట్టాలని ఉపాధి హామీ కూలీలకు ఎంపీడీవో నరేశ్ సూచించారు. గురువారం ఆయన ముస్తాపూర్ శివారులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలు చేపడుతున్న చేపల చెరువు తవ్వకం కొలతల ప్రకారం చేయాలని ఆదేశించారు. కూలీలకు అవసరమైన వసతులు కల్పించాలని క్షేత్రసహాయలకు సూచించారు. ఎంత మంది పనుల్లో పాల్గొంటున్నారని మస్టర్లను పరిశీలించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు.



చేపల చెరువు తవ్వకాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించండి

భిక్కనూరు: వచ్చే బడ్జెట్‌లో విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం 15 శాతం నిధులను కేటాయించాలని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన భిక్కనూరులో మాట్లాడుతూ.. విద్యారంగంలో మార్పులు తీసుకొస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఏమాత్రం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. గతేడాది బడ్జెట్‌లో 7 శాతం నిధులను మాత్రమే కేటాయించి వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. నేతలు ఎండీ సమీర్‌ఖాన్, నరేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంధం సంజయ్

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



ట్రోఫీ అందజేస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సీఐ సంపత్ తదితరులు

భిక్కనూరు : క్రీడలతో యువతలో స్నేహభావం పెంపొందుతుందని భిక్కనూరు తహసీల్దార్ శివప్రసాద్ అన్నారు. గురువారం తిప్పాపూర్‌లో పదమూడు రోజులుగా జరుగుతున్న తిప్పాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో విజేతలైన జట్లకు బహుమతుల ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ.. యువత క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని నేటి ఓటమి రేపటి గెలుపునకు పునాదిగా భావించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. 40 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో విన్నర్ మెదక్ జిల్లా జాప్తిశివనూర్ జట్టుకు రూ.15వేల నగదు బహుమతి, రన్నర్ తిప్పాపూర్ జట్టుకు రూ.10 వేల నగదుతో పాట ట్రోఫీలను అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, సీఐ సంపత్‌కుమార్, ఎస్సై అంజనేయులు, వీడీసీ అధ్యక్షుడు కొండ సిద్దరాములు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీంరెడ్డి, నేతలు కుంట లింగారెడ్డి, ధర్మయ్య పాల్గొన్నారు.

విద్యుత్ తీగల బిగింపు

సాక్షి ఎఫెక్ట్..



భిక్కనూరు : ర్యాగట్లపల్లిలో ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి తీగలు బిగించడం మరిచిపోయిన విషయాన్ని ఈ నెల 5న 'సాక్షి' దినపత్రికలో 'స్తంభం అమర్చారు.. తీగలు మరిచారు' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో ట్రాన్స్‌కో అధికారులు స్పందించి గురువారం తీగలను బిగించి లైట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు 'సాక్షి' దిన పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

సమాచారం..

19న ఎల్ఐసీ ఏజెంట్ల చలో ఢిల్లీ



కామారెడ్డి అర్బన్: ఎల్ఐసీ ఏజెంట్లు ఈ నెల 19న చలో ఢిల్లీ కార్యక్రమం పేరిట న్యూఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి యునైటెడ్ ఫోరం ఆఫ్ ఎల్ఐసీ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తరలివెళ్తునట్టు స్థానిక భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) నాయకులు తెలిపారు. ఈ మేరకు గురువారం కామారెడ్డి బ్రాంచి మేనేజర్ కృష్ణమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. లియాఫీ బ్రాంచి అధ్యక్షుడు కె.నారాయణరావు, కోశాధికారి ఉమాపతి, ఏజెంట్లు పాల్గొన్నారు.